


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
అక్టోబర్ 29, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## నేతలు,జడ్జీలు కలవడం మామూలే

::: సీజేఐ జస్టిస్ చంద్రచూడ్



## బుచ్చమ్మది.. రేవంత్ చేసిన హత్య

సీఎం, హైడ్రాపై కేసు పెట్టాలి: కేటీఆర్

# 2 రోజుల సమయం ఇవ్వండి

### ఆలోపు రాజ్‌పాకాల పోలీసుల ఎదుట హాజరు కావాలి

విచారణకు సహకరించకపోతే చర్యలు తీసుకోవచ్చు: హైకోర్టు

ఫాంహౌస్ కేసులో ఆదేశాలు.. కేటీఆర్ బావమరిదిని కాబట్టే టార్గెట్ : రాజ్ పాకాల

సహకరించకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చు: హైకోర్టు ఆదేశాలు



హైదరాబాద్, అక్టోబరు 28 : జన్వాడ ఫాంహౌస్ పార్టీ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ పాకాలకు హైకోర్టులో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో పోలీసుల ఎదుట హాజరయ్యేందుకు రాజ్ పాకాల అలియాస్ పాకాల రాజేంద్రప్రసాద్‌కు న్యాయస్థానం రెండు రోజుల సమయం ఇచ్చింది. రెండు రోజుల తర్వాత పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది. పోలీసుల ఎదుట హాజరై కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు అందజేసి దర్యాప్తునకు సహకరించాలని తెలిపింది. ఫాంహౌస్ పార్టీ కేసులో పోలీసులు చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, తన వ్యక్తిగత స్వేచ్ఛలో జోక్యం చేసుకోకుండా అడ్డుకోవాలని, బీఎన్ఎసఎస సెక్షన్ 35 ప్రకారం ముందస్తు నోటీసు ఇచ్చేలా ఆదేశించాలని, కేసు దర్యాప్తుపై స్టే విధించాలని కోరుతూ రాజ్ పాకాల హైకోర్టులో లంచ్ మోషన్ రూపంలో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మయూర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. “కేటీఆర్ కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకున్నారు. పిటిషనర్ కేటీఆర్ బావమరిది కాబట్టి రాజకీయ కక్ష సాధింపు, దురుద్దేశంతో తప్పుడు కేసులో ఇరికించి వేధించాలని చూస్తున్నారు. ఇంట్లో జరిగే వేడుకలపై దాడులు చేస్తారా? అక్కడ ఉండే ఉద్యోగికి పాజిటివ్ వస్తే పిటిషనర్‌ను ఎలా నిందితుడిగా చేరుస్తారు? నూతన గృహప్రవేశం సందర్భంగా వేడుకలు చేసుకోరా? ఉదయం 9.30 గంటలకు నోటీసు ఇచ్చి 11 గంటలకు హాజరు కావాలంటే ఎలా? ఇటీవల ఒక మంత్రి కేటీఆర్‌పై తీవ్ర పదజాలంతో పరువునష్టం కలిగేలా వ్యాఖ్యలు చేశారు. మరో మంత్రి దీపావళిలోపు రాజకీయ బాంబులు పేలతాయని వ్యాఖ్యానించారు. రాజకీయ కక్షలో భాగంగానే గృహప్రవేశ వేడుకలపై దాడులు చేశారు. రాత్రి సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా

(మిగతా 2వ పేజీలో)



## ఎంపీ పప్పూ యాదవ్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరిక




## మరో 60 విమానాలకు బాంబు బెదిరింపు

# నిర్ణయాలన్నీ కేసీఆర్‌వే

కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరైన మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు

కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల స్థలాల ఎంపిక ఆయనదే

నీటిని నిల్వ చేయాలన్నదీ మాజీ ముఖ్యమంత్రే.. హై పవర్ కమిటీ సమావేశాల్లోనే నిర్ణయాలు

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌తో మాజీ ఈఎన్సీ.. సంబంధిత పత్రాలు అందజేసిన నల్లా వెంకటేశ్వర్లు

అంచనాలు, సవరణలకూ కేసీఆరే ఆమోదం తెలిపారని వెల్లడి





హైదరాబాద్, అక్టోబరు 28 : కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నిర్మించడానికి స్థలాలను ఎంపిక చేయడంబీ బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడంబీ ఆ నిల్వలను పెంచడం వంటి కీలక నిర్ణయాలన్నిటినీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆరే తీసుకున్నారని రామగుండం మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ మేరకు తగిన ఆధారాలనుబీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన సమావేశ పత్రాలను జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌కు సమర్పించారు. కాళేశ్వరం బ్యారేజీలపై విచారణలో భాగంగా సోమవారం ఆయన మరోసారి కమిషన్ ఎదుట క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరయ్యారు. ఇంతకుముందు కమిషన్ అడిగిన 16 ప్రశ్నలకు సంబంధించి తాను ఇచ్చిన జవాబులకు అనుగుణంగా సంబంధిత పత్రాలను అందజేశారు. డీపీఆర్ తయారీ బాధ్యతను వ్యాప్కోస్‌కు అప్పగించాలని ఆదేశించింది ఎవరు? ఆ డీపీఆర్‌లకు ఎవరు ఆమోదం తెలిపారు!? బ్యారేజీలను ఫలానా ప్రాంతాల్లోనే కట్టాలని ఆదేశాలు ఇచ్చింది ఎవరు? అని కమిషన్ గత విచారణలో ప్రశ్నించగా.. మాజీ సీఎం కేసీఆరేనని చెప్పిన ఆయన.. ఇప్పుడు అందుకు సంబంధించిన పత్రాలను అందించారు. అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశాలతోనే హై పవర్ కమిటీ (హెచ్‌పీసీ) ఏర్పాటైందని, ఆ కమిటీ సమావేశంలోనే ఫలానా ప్రాంతాల్లో బ్యారేజీలు కట్టాలంటూ నిర్ణయం తీసుకున్నారని చెబుతూ.. హెచ్‌పీసీ సమావేశం తాలూకు మినిట్స్‌ను అందించారు. అలాగే, బ్యారేజీల

(మిగతా 2వ పేజీలో)




## 11 మంది ఐఏఎస్‌ల బదిలీ

రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి.. నల్లగొండ కలెక్టర్‌గా త్రిపాఠీ

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల కమిషనర్‌గా శశాంక

నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా మేడ్చల్ జెడ్పీసీఈవో దిలీప్‌కుమార్

, హైదరాబాద్: రాష్ట్రంలో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరో ఇద్దరు ఐఏఎస్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రస్థాయి కమిషనర్లు, డైరె క్టర్లు, జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ జాబి తాలో ఉన్నారు. వీరితో పాటు ఇద్దరు ఐఎఫ్ఎస్ అధికా రులను కూడా ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమ వారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ టి.కె. శ్రీదేవిని మళ్లీ పుర పాలక శాఖకు పంపారు. ఆమెను కమిషనర్ అండ్ డైరె క్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ)గా బదిలీ చేస్తు న్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం సమాచార, పౌర సంబంధాల శాఖ (ఐఅండ్‌పీఆర్) స్పెషల్ కమిషనర్‌గా ఉన్న ఎం. హనుమంత రావును యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయగా, ఐఅండ్‌పీఆర్ బాధ్యతలను రెవెన్యూ జాయింట్ సెక్ర టరీ ఎస్.హరీశ్‌కు అప్పగించారు. ఆయనను ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్‌గా బది లీ చేసినప్పటికీ రెవెన్యూ శాఖ జాయింట్ సెక్రటరీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతల్లో కొనసాగుతారని ఉత్తర్వుల్లో వెల్లడించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సి.నారాయణరెడ్డిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయగా, ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న శశాంకకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. కాగా సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌గా నియమితులైన ఎస్. హరీశ్ సోమవారం ఆన్‌లైన్‌లో బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తికి వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్‌గా, హాకా ఎండీ కె. చంద్రశేఖర్‌రెడ్డికి పాడి అభివృద్ధి సమాఖ్య ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు

# అలుపెరుగని 40 ఏళ్ళ కాషాయ సిపాయి

**స్వయం సేవకుడు... విద్యార్థి పరిషత్, బీజేపీ నాయకుడి కొనసాగుతోన్న ప్రస్థానం**

**పార్టీ బలోపేతం లక్ష్యంగా అడుగులు**

**ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ కీలకనేతగా ఎదిగిన దశరథ్ సాగర్**





వార్తమిర్రర్ / గణేష్ సాగర్ : 1980లో లాల్ కృష్ణ అద్వానీ అటల్ బిహారీ వాజపేయి అభిమానిగా, టైగర్ నరేంద్ర ఇంద్రసేనారెడ్డి , దోనూరి వీరారెడ్డి నాయకత్వంలో భారతీయ జనతా పార్టీకి ఆకర్షితులై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ స్వయం సేవకుడిగా, నియోజకవర్గంలో జరిగే ప్రాథమిక శిక్ష వర్గాలకు వెళ్తూ గ్రామంలో జరిగిన ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలకు సహకారం అందిస్తూ. విద్యార్థి దశలో అఖిల భారత విద్యార్థి పరిషత్ నాయకుడిగా విద్యార్థి కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక సేవలు చేసిన నాయకుడు, సంస్థాన్ నారాయణపురంలో వివేకానంద యువకేంద్ర వ్యవస్థాపక సభ్యుడుగా,1991-92 లో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నో సేవలు అందించిన వడ్డేపల్లి దశరథ సాగర్, 1980 నుంచి 92 వరకు అయోధ్య ఉద్యమంలో గ్రామంలోకి వచ్చిన శ్రీరామ పాదుకలను ఇంటింటికి తీసుకు వెళ్లడంలో కీలక పాత్ర పోషించారు, అయోధ్య రామాలయ నిర్మాణం కోసం జరిగే ప్రతి కార్యక్రమాన్ని తన భుజాన



వేసుకొని అనేక కార్యక్రమాలు నిర్వహించారు నాటి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపుకై ఒక ఆర్టిస్టుగా వాల్ రైటింగ్ లో కీలక పాత్ర వడ్డేపల్లి దశరథ్ సాగర్ ది.. హైదరాబాద్ నగరంలో నాగోల్ అయోధ్య నిర్మాణానికి నిధి సేకరణ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించారు, కరోనా సమయంలో బిజెపి ఆధ్వర్యంలో నాగోల్ ప్రాంతంలోనే కొంతమంది టీం గా ఏర్పడి నిరుపేదలకు నిత్యవసర వస్తువులను, మాస్కులను, శానిటైజర్ లను అందజేయడంలో కీలక పాత్ర పోషించారు 2018-2021 భారతీయ జనతా పార్టీ నాగోల్ డివిజన్ జనరల్ సెక్రెటరీ గా సేవలు రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబిసి జనరల్ సెక్రెటరీగా ప్రస్తుతం భారతీయ జనతా పార్టీకి సేవలందిస్తూ మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో ఈటెల రాజేందర్ గెలుపులో నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ గెలుపులో తన వంతు కృషి ఉందని తెలిపారు, పార్టీ పదవులు తను ఈనాడు అడగలేదని పార్టీ ఏ పదవులు అప్పజెప్పిన పార్టీ బలోపేతానికి కృషి చేశానని తెలిపారు, భవిష్యత్తులో పార్టీ ఏ పదవి బాధ్యతలు అప్పజెప్పిన తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని తెలిపారు వడ్డేపల్లి దశరథ సాగర్... వార్త మిర్రర్ దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ ద్వారా వడ్డేపల్లి దశరథ సాగర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు


# మన సముద్ర సంపదను మనమే కాపాడుకుందాం

- **మన సముద్రం లోని ప్లాస్టిక్ వ్యర్థాలు మనమే తొలగిద్దాం**
- **జి విజయ. జాయింట్ డైరెక్టర్. ఫిషరీస్ డిపార్ట్మెంట్.**



విశాఖపట్నం వార్త మిర్రర్ : మన సముద్ర సంపదను మనమే కాపాడుకుందాం అని ఫిషరీస్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ జి విజయ కోరారు. సోమవారం సాయంత్రం ఫిషరీస్ డిపార్ట్మెంట్, డబ్ల్యు డబ్ల్యు ఎఫ్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ లు ఫిషింగ్ హార్బర్లో 10 వ జెట్టిని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సముద్రం ఉండే ప్లాస్టిక్ వ్యర్థాలను జెల్లీ ఫిష్ అనుకుని చేపలూ, తాబేళ్లు తిని మృతి చెందుతున్నాయన్నారు. మన సముద్రం లోని ప్లాస్టిక్ వ్యర్థాలు మనమే తొలగించాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎపి మెకనైజ్డ్ బోట్ యాజమని ఎస్ నర్సింగరావు మాట్లాడుతూ మన సముద్రాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి లేకుంటే మనకే నష్టం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యు డబ్ల్యు ఎఫ్ సంస్థ ప్రతినిధి హానీ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, కోఆర్డినేటర్ జె రవితేజ, ఎపి బోట్ ఆపరేటర్ల వెల్ఫేర్ సంస్థ ప్రతినిధులు మున్నం బాలాజి , గరగయ్య, ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు మాట్లాడారు.

# 2 రోజుల సమయం ఇవ్వండి





ఎక్సైజ్ అధికారులు, ఎస్వోటీ పోలీసులు ఇంట్లోకి చొరబడ్డారు. బంధువులతో వేడుకల్లో ఉండగా నార్కోటిక్ పరీక్షల కోసం పిటిషనర్‌ను నిర్బంధించడంతోపాటు మహిళలని చూడకుండా శాంపిల్స్ కోసం ఇబ్బందులకు గురిచేశారు. ఎలాంటి డ్రగ్స్ దొరక్కపోయినా తప్పుడు కేసులు నమోదు చేశారు. ఈ అక్రమ కేసు దర్యాప్తుపై స్టే ఇవ్వడంతోపాటు అరెస్టను అడ్డుకోవాలి" అని కోరారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ.. "రాజకీయ దురుద్దేశం అనేది కేవలం ఆరోపణ మాత్రమే. పోలీసులు చట్టప్రకారం వ్యవహరిస్తున్నారు. విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చాం. హాజరవకపోతే అరెస్ట్ చేస్తామని సాధారణంగా నోటీసులో ఉంటుంది. పిటిషనర్‌ను లక్ష్యంగా చేసుకుని అరెస్ట్ చేసే ఉద్దేశం పోలీసులకు లేదు. అది కేవలం పిటిషనర్ ఆందోళన మాత్రమే. పిటిషనర్‌కు సన్నిహితుడైన మద్దూరి విజయ్‌కి కొకైన్ పాజిటివ్ వచ్చింది. అనుమతిలేని మద్యం సీసాలు లభించాయి. దర్యాప్తు ప్రారంభ దశలో ఉండగానే కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు ఇవ్వరాదు. దర్యాప్తులో ఆధారాలు లభిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. విదేశీ మద్యం, డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు సమాచారం వచ్చిన వెంటనే నిబంధనల ప్రకారం తనిఖీలు చేపట్టాం. కొకైన్ పాజిటివ్ వచ్చిన వ్యక్తి పిటిషనర్‌కు అత్యంత సన్నిహితుడు. అతడు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశాం" అని పేర్కొన్నారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. "పిటిషనర్ ఇటీవలే జన్వాడకు మారినందున గృహప్రవేశ వేడుకలు నిర్వహించినట్లు చెబుతున్నారు. అతిథులకు మద్యం ఇచ్చామే తప్ప డ్రగ్స్ ఇవ్వలేదంటున్నారు. మద్దూరి విజయ్‌కి కొకైన్ పాజిటివ్ వచ్చింది కాబట్టి డ్రగ్స్ వినియోగం నేపథ్యంలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తిస్థాయి దర్యాప్తు చేయాల్సి ఉందని ఏఏజీ చెబుతున్నారు. ఈ కేసులో పోలీసులు బీఎన్ఎస 35 నోటీసును 28న (సోమవారం) పిటిషనర్‌కు అందజేశారు. ఎలాంటి సమయం ఇవ్వలేదు కాబట్టి దర్యాప్తు పారదర్శకతపై అనుమానం వ్యక్తంచేస్తున్నారు. నోటీసుకు స్పందిస్తూ దర్యాప్తుకు సహకరిస్తున్నంత వరకు పిటిషనర్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దు. పోలీసుల నోటీసుకు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్‌కు రెండురోజుల సమయం ఇవ్వాలి. న్యాయవాదితో కలిసి పిటిషనర్ పోలీసుల ఎదుట హాజరుకావచ్చు. పోలీసులు చట్టప్రకారం వ్యవహరించవచ్చు" అని పేర్కొంది. ఒకవేళ డ్రగ్స్ వినియోగించినట్లు తేలినా ఆరు నెలలే జైలుశిక్ష పడుతుంది కాబట్టి.. అలాంటి సందర్భాల్లోనూ ముందుగా నోటీసు ఇవ్వాలి కదా? అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

### శ్రవణ్‌రావు బెయిల్‌పై వివరణ కోరిన హైకోర్టు

ఫోన్‌ట్యాపింగ్ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని పేర్కొంటూ ఈ కేసులో ఏ-6గా ఉన్న శ్రవణ్‌కుమార్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని.. పోలీసులు పెట్టిన సెక్షన్లు తనకు వర్తించవని పేర్కొన్నారు. బీఆర్ఎస పార్టీలో చేరాలని తాను ఇతర పార్టీల నాయకులను కోరినట్లు తప్పుడు ఆరోపణలు చేశారని.. అయితే, ఇతర నిందితులతో తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం.. బెయిల్ పిటిషన్‌లో కౌంటర్ దాఖలు చేయాలని పేర్కొంటూ పోలీసులకు నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణ నవంబరు 7కు వాయిదా వేసింది.

### పబ్బుల వల్ల రోడ్డు ప్రమాదాలు

జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో పబ్బుల వల్ల భారీగా ప్రమాదాలు జరుగుతున్నాయని.. వీటిని అరికట్టాలని ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్‌కు ధర్మాసనం సూచించింది. బడాబాబుల పిల్లలు పబ్బుల్లో హంగామా చేస్తూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని, పబ్బులను నియంత్రించేలా నిబంధనలు రూపొందించాలని పేర్కొంది. జూబ్లీహిల్స్ ప్రాంతాంలో దాదాపు 60 వరకు పబ్బులు ఉన్నాయని.. అక్కడ స్పెషల్ డ్రైవ్‌లు పెట్టాలని పేర్కొంది. అక్కడ రోజూ కనీసం ఒక్క ప్రమాదం అయినా జరుగుతోందని వ్యాఖ్యానించింది.



## సేవాదళ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

### కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 28 ...చిలకలగూడ లో కాంగ్రెస్ సేవాదళ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పలువురు మహిళా కార్యకర్తలు దాదాపు 150 మందికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలనలోకి వచ్చాక మహిళలకు మరింత ప్రాధాన్యత పెరిగిందని మహిళల అభ్యున్నతికి పురోగతికి కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ రకాల సహాయ సహకారాలు అందిస్తూ మహిళలను అన్ని రంగాల్లో రాణించాలని ఇందిరా మహిళా శక్తి స్కీం, మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తూ వారి అభివృద్ధికి గౌరవానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జితేందర్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ రేణు కుమార్, రాష్ట్ర యువ నాయకుడు శ్రవణ్ కుమార్, సేవా దళ్ జనరల్ సెక్రెటరీ రామని, సికింద్రాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు ప్రదీప్ చంద్ర, కాంగ్రెస్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ నూతన మున్సిపాలిటీ కమిషనర్‌గా సుదర్శన్

దేవరకొండ అక్టోబర్ 28 వార్త మిర్రర్ : దేవరకొండ మున్సిపల్ కమిషనర్ గా సోమవారం నాడు దేవరకొండ మున్సిపాలిటీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన నూతన కమిషనర్ వై. సుదర్శన్ గతంలో దేవరకొండ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన భాస్కర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపాలిటీ బదిలీ అయ్యారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫీర్జాదిగూడ మున్సిపాలిటీ కమిషనర్ గా పని చేస్తున్న వై సుదర్శన్ దేవరకొండ మున్సిపాలిటీ బదిలీ దేవరకొండ మున్సిపాలిటీలో బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్ వై.సుదర్శన్ మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సిబ్బంది సహకరించాలని వారు కోరారు.



## రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు

మందమర్రి అక్టోబర్ 28: వార్త మిర్రర్ ప్రతినిధి రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టనున్నట్లు పట్టణ సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు. సోమవారం సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగిన ప్రాంతాలను నేషనల్ హైవే అధికారులతో కలిసి పరిశీలించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వాహనదారులు రహదారి భద్రతా చర్యలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రాజశేఖర్ నేషనల్ హై వే అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపు? ప్రతిపాదన తిరస్కరణ

హైదరాబాద్ : తెలంగాణలో విద్యుత్ ఛార్జీల పెంపు? ప్రతిపాదనను ఈఆర్సీ తిరస్కరించింది. డిస్కమ్‌ల ప్రతిపాదనలను సోమవారం ఈఆర్సీ తిరస్కరించటంతో సామాన్య వినియోగదారులకు ఊరట లభించింది. 800 యూనిట్లు దాటితే ఫిక్స్‌డ్ ఛార్జీలు రూ. 10 నుంచి రూ. 50 పెంచాలనే డిస్కమ్‌ల ప్రతిపాదనలను కమిషన్ ఆమోదించలేదు. డిస్కమ్‌ల 8 పిటిషన్లపై కమిషన్ తన అభిప్రాయాలను వెల్లడించిందని ఈఆర్సీ చైర్మన్ శ్రీరంగారావు తెలిపారు. "అన్ని పిటిషన్లపై ఎలాంటి లాప్స్ లేకుండా వెల్లడించాలని నిర్ణయించింది. 40 రోజుల తక్కువ సమయంలో నిర్ణయం వెలువరిస్తున్నాం. విద్యుత్ సంస్థల ఆర్థిక స్థితిగతులు, వినియోగదారులు, ప్రభుత్వ సబ్సిడీ దృష్టిలో పెట్టుకొని కమిషన్ నిర్ణయం తీసుకుంటుంది. ఎనర్జీ చార్జీలు ఏ కేటగిరిగిలో కూడా పెంచడం లేదు. స్థిర చార్జీలు రూ.10 యథాతథంగా ఉంటాయి. పౌల్ట్రీ ఫామ్, గోట్ ఫామ్‌లను కమిషన్ ఆమోదించలేదు. హెచ్‌టీ కేటగిరిలో ప్రతిపాదనలు రిజక్ట్ చేశాం. 132కేవీఏ, 133కేవీఏ, 11కేవీలలో గతంలో మాదిరిగానే ఛార్జీలు ఉంటాయి. లిఫ్ట్ ఇరిగేషన్‌కు కమిషన్ ఆమోదించింది. టైమ్ ఆఫ్ డేలో పీక్ అవర్‌లో ఎలాంటి మార్పు లేదు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటలకు నాన్ పీక్ అవర్‌లో రూపాయి నుంచి రూపాయిన్నర రాయితీ పెంచాం. చేనేత కార్మికులకు హార్స్ పవర్‌ను పెంచాం. హెచ్‌పీ 10 నుంచి హెచ్‌పీ 25కి పెంచాం. గృహ వినియోగదారులకు మినిమమ్ చార్జీలు తొలగించాం. గ్రిడ్ సపోర్ట్ చార్జీలు కమిషన్ ఆమోదించింది. ఆర్ఎస్పీ ఇవి కేవలం ఐదు నెలల వరకే ఉంటాయి. రూ.11,499.52 కోట్లు ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చింది. రూ.1,800 కోట్లు ప్రపోజల్స్ ఇచ్చారు. డిస్కంలు రూ.57,728.90 పిటిషన్ వేస్తే.. ఈఆర్సీ రూ.54,183.28 కోట్లు ఆమోదించింది' అని వివరాలు వెల్లడించారు.



## రాష్ట్ర వ్యాప్త విస్తరనే లక్ష్యంగా రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షునిగా గజం శ్రావణ్ ని నియమించాం

### టి ఎస్ సివి రాష్ట్ర అధ్యక్షులు నర్రి స్వామి కురుమ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్)

తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశం తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్ట్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా గ్రామము పుట్టపాక ,మండలం నారాయణపురం నివాసి గజం శ్రావణ్ నీ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది కాబట్టి గజం శ్రావణ్ ఈ సంస్థకు విశేషమైన సేవలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టి ఎస్ సి వి విస్తరించడం కోసం కృషి చేయాలన్నారు బాధ్యతలు స్వీకరించిన గజం శ్రావణ్ మాట్లాడుతూ నర్రి స్వామి,కి రాష్ట్ర కార్యాలయంలో లో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాకు టీఎస్ ఏవి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బాధ్యతలని అప్పగించినందుకు నర్రి స్వామి,కి హృదయపూర్వక ధన్యవాదాములు నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు,దువ్వ నవీన్,అనిమల శ్రీరాము,ముసం చంద్రశేఖర్,రామ ప్రతిజ్ఞ చారి, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు సింగం కృష్ణ, శ్రీరామ్ నరసింహ,జగన్, రేవనపల్లి బుగ్గ రాములు,గజం శ్రవణ్,పల్లె వెంకట్ రెడ్డి,దోటీ రమేష్, బొల్లేపల్లి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మణికంత కార్ వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణపూర్ బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డు శ్రీ మణికంత కార్ వాషింగ్ సెంటర్ ని గుండు నవీన్ గౌడ్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపురం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ హాజరై శ్రీ మణికంత కార్ సర్వీసింగ్ సెంటర్ నిర్వాకులు, గుండు నవీన్ గౌడ్ నీ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో. స్థానిక నాయకులు వ్యాపారస్తులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు హామీలను పక్కదారి పట్టించడం కోసమే కేటీఆర్ ఇంటి పై దాడి

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు, ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కదారి పట్టించడం కోసమే కక్ష సాధింపు చర్యలో భాగమే కేటీఆర్ ఇంటి పై దాడి, కేటీఆర్ బావమరిది ఇంటిపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు, పోలీస్ యంత్రాం గాన్ని కేటీఆర్ ఇంటి మీదకి అరెస్టుల పేరుతో పంపిస్తున్నట్లుగా ప్రజా పాలన పేరుతో పోలీస్ పాలన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని ప్రజలందరూ కేటీఆర్ ఇంటి మీద దాడిని ఖండించాలని విజ్ఞప్తి చేశారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్

## ఉచితంగా పట్టభద్రుల ఓటర్ నమోదు

### -ట్రస్మా జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్దయ్య -



మందమర్రి అక్టోబర్ 28: వార్త మిర్రర్ ప్రతినిధి

మెదక్,నిజామాబాద్, కరీంనగర్ ,అదిలాబాద్,ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టబదుల ఓటర్ నమోదు కార్యక్రమం బడ్జెట్ పాఠశాలల సంఘం ట్రస్మా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్దయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 30న ఉదయం నుండి సాయంత్రం వరకు పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలోని కర్ర మహేంద్ర రెడ్డి ఎల్ఐసి కార్యాలయంలో ఉచిత ఓటర్ నమోదు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన పట్టభద్రులు వారి డిగ్రీ మెమో, ఆధార్ కార్డు,పాస్ ఫోటో తీసుకువచ్చి ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ అవకాశాన్ని పట్టణం, మండలంలోని పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 28

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో స్వాతి దంతవైద్యశాల జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ స్వాతి గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఉచిత వైద్యశిబిరం నివహించిన స్వాతి దంతవైద్యశాల యాజమాన్యం వారికి మాజీ లక్మిపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి ధన్యవాదాలు చెలియజేశారు.

# నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు డివిజన్ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

### సహకార సంఘాలు రైతుల సంక్షేమం కోసం పనిచేస్తాయాలి:



దేవరకొండ అక్టోబర్ 28 వార్త మిర్రర్ :సహకార సంఘాలు రైతుల సంక్షేమం కోసం పనిచేస్తాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం నాడు దేవరకొండ పట్టణంలోని పి పి ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డివిజన్ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగంగా దేవరకొండలో ఉన్నటువంటి సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని సహకార సంఘాలకు ప్రస్తుతం నిధుల కొరత ఉండగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల రుణమాఫీ అయినవారికి వెంటనే లోను మంజూరు చేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఇబ్బంది కలగకుండా పనిచేయాలని ఆయన కోరారు. రైతుకు బ్యాంకు సహకారం ఎంతగానో దోహదపడుతుందని వారికి మరింత భరోసా ఇస్తూ సహకార సంఘాలు అధికారులు చిత్తశుద్ధితో పనిచేసే రైతులకు మరింత భరోసా కల్పించే విధంగా పనిచేయాలని ఆయన తెలియజేశారు. అనంతరం దేవరకొండ లోని డివిజన్ స్థాయి బ్యాంకు ను పరిశీలించి బ్యాంకును మెరుగైన మార్పులను చేయాలని బ్యాంకులో మరింత హుందాగా కస్టమర్లకు ఇబ్బంది కలగకుండా భవనాన్ని ఆధునిక హంగులతో రూపుదిద్దాలని జిల్లా అధికారులకు చైర్మన్ లకు తెలిపారు. అనంతరం డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేవరకొండ డివిజన్ స్థాయిలో సహకార బ్యాంకు సేవలు మరింత విస్తృతం చేస్తామని డివిజన్ పరిధిలోనే డిసిసిబి బ్యాంక్ సేవలు పునర్ వైభవాన్ని చాటేలా అధికారులు పనిచేయాలని ఆయన కోరారు. రైతులకు అవసరమైన లోన్లను ఎప్పటికప్పుడు మంజూరు చేయాలని జిల్లాలోని దేవరకొండ డివిజన్ కు ఒక ప్రత్యేకత ఇవ్వాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాని జమున మాధవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లు జాల నరసింహారెడ్డి, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మాధవరం శ్రీనివాస్ రెడ్డి నాగార్జున రెడ్డి పల్ల ప్రవీణ్ రెడ్డి రుక్మారెడ్డి కోర్ర రామ్ సింగ్ కిన్నెర హరికృష్ణ సహకార బ్యాంక్ అధికారులు డిసిఈఓ శంకర్రావు, సహకార పరపతి కేంద్రాధికారి పాత్యానాయక్ దేవరకొండ బ్రాంచ్ మేనేజర్ కే.నెహ్రూ జ్యోతి, మేనేజర్ లు రజిత సయ్యద్ బాషా ఉదయ్ సూపర్వైజర్లు ఏ.భరత్ ప్రవీణ్ బాలు తదితరులు పాల్గొన్నారు.



## కార్ వాషింగ్ సెంటర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 28 చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డు శ్రీ మణికంత కార్ వాషింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా వాషింగ్ సెంటర్ ని ప్రారంభించడం జరిగినది.చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ యువత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తన సొంతంగా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని తను మరో పదిమందికి ఉపాధి కల్పించేలాగా ఉండాలన్నారు అలాగే చౌటుప్పల్ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇలాంటి కార్ వాషింగ్ ఏర్పాటు చేయడంలో మున్సిపల్ ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు అలాగే శ్రీ మణికంత కార్ వాషింగ్ నిర్వాహకులు గుండు నవీన్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎండీ బాబా షరీఫ్, కొయ్యాడ సైదులు,గోపగొని లక్ష్మణ్, తాడూరి పరమేష్, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ల యాదయ్య,సీవీర్ శ్రీనివాస్, వంశీ దిండు భాస్కర్ దితరులు పాల్గొన్నారు.



## గీత కార్మికులకు అండగా ఉంటా..ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి అక్టోబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి:- గౌడ కార్మికులు ప్రమాదాల నుంచి రక్షించుకోవడానికి కాటమయ్య రక్షక కవచం ఉపయోగపడే విధంగా ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కల్వకుర్తి,వెల్దండ మండలాలకు సంబంధించిన 56 మంది లబ్ధిదారులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డితో కలిసి గీత కార్మికులకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. చెట్లపై పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా ఉండడానికి కాటమయ్య రక్షక కవచం తిట్లు అందించడం జరుగుతోందని చెప్పారు. గౌడ కులస్తులకు ప్రభుత్వ పక్షాన పెన్షన్లు, ప్రమాదాల సమయంలో పరిహారం అందించడానికి చర్యలు చర్యలు తీసుకుంటు న్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు



## ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్య కుటుంబానికి జర్నలిస్టుల ఆర్థిక చేయూత

మిర్యాలగూడ, అక్టోబర్ 28:- (వార్త మిర్రర్ ప్రతినిధి) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించిన ప్రెస్ ఫోటోగ్రాఫర్ పి.నాగయ్య కుటుంబానికి మిర్యాలగూడ మండలం ఆవంతిపురం గ్రామంలో మిర్యాలగూడ జర్నలిస్టులు రూ. 1,24,300లు ఆయన కుటుంబానికి సోమవారం అందజేశారు. అదేవిధంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ సహకారంతో రెండు క్వింటాల్ల బియ్యాన్ని సహాయం కోరగా అందించేందుకు అంగీకరించారు. నాగయ్య కుటుంబానికి ఆర్థిక భరోసా అందించిన ప్రతి ఒక్కరికి కుటుంబ సభ్యులు జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హమీద్, కె.నాగయ్య, అస్లాం ,అయబ్, నాజీముద్దీన్, అశోక్, ప్రభ వెంకన్న, నరేందర్ రెడ్డి, మంద సైదులు, లక్ష్మణ్, యాదగిరి, బి.మట్టయ్య, ఎ.రమేష్, పి.బాలాజీ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు .



## మృతురాలి కుటుంబానికి ద్యాప నిఖిల్ రెడ్డి ఆర్థిక సహాయం

కల్వకుర్తి.ఊర్కొండ అక్టోబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలంలోని ఊర్కొండ పేట గ్రామానికి చెందిన కప్పెర ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ"5000 అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్ రెడ్డి,షైబాజ్,కప్పెర చంద్రయ్య, అశోక్,మ్యాకల శ్రీనివాసులు,శ్రీశైలం, మన్సూర్, షాకేర్, సహదేవ్, మాసుం, ఎల్లప్ప, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మనిషిని చైతన్యం, విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దేవి గ్రంథాలయాలు

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 28:- (వార్త మిర్రర్ ప్రతినిధి) గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. సోమవారం నవచేతన బుక్ సమితి సంచార గ్రంథాలయ వాహనాన్ని స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఒక అంధుడి చేత స్థానిక ఎన్ఎస్పి ఎంఆర్సిఆర్ స్మారక గ్రంథాలయం ముందు ప్రారంభింప జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని మనిషిని చైతన్యవంతులుగా, విజ్ఞానవంతులుగా చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో మట్టి మనిషి వేనపల్లి పాండురంగారావు, మాజీ సర్పంచ్ చల్ల అంజిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శులు ఎండి సయ్యద్, ధీరావత్ లింగా నాయక్ దళిత సంఘం నాయకులు వలపట్ల వెంకన్న సిపిఐ నాయకులు పోలేపల్లి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.



## ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్ గా భావించి శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

### వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి

ఎల్బీనగర్, 28 అక్టోబర్ ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీసు గా భావించి శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు సహకరించి, ప్రజలను చైతన్య వంతులను చేయాలని వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి పిలుపునిచ్చారు.పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీ పనామా చౌరస్తా, సుష్మ చౌరస్తా, ఆటోనగర్, రైతు బజార్,గణేష్ టెంపుల్ చౌరస్తా వరకు కొనసాగింది. వనస్థలిపురం ఏసీపి కాశిరెడ్డి మాట్లాడుతూ పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా అహర్నిశలు ప్రజల కోసం శ్రమించి విధి నిర్వహణలో అసువులు బాసారని గుర్తు చేశారు . తమ ప్రాణాలను పణంగా పెట్టి పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలందరూ తమకు సహకరించి నప్పుడే శాంతి భద్రతను కాపాడేందుకు సులభ తరం అవుతుందని చెప్పారు . అంతే కాకుండా ప్రజలు సహకరించినప్పుడే నేరాలను అదుపు చేసేందుకు నేరస్తులను పట్టుకునేందుకు వీలవుతుందని, ప్రజలు కూడా పోలీసులలో భాగమే అని కాశిరెడ్డి గుర్తు చేశారు . ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్ అని భావించి సంఘ విద్రోహుల ఆట కట్టించేందుకు సమాచారం ఇచ్చి సహకరించాలని కాశిరెడ్డి కోరారు . ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వేళల అందుబాటులో పోలీసులు ఉంటారని కాశిరెడ్డి వెల్లడించారు . ఈ కార్యక్రమంలో ఏసీపి తో పాటు వనస్థలిపురం సీఐ సిహెచ్. శ్రీనివాసులు , మీర్పేట్ సిఐ నాగరాజు, అబ్దుల్లాపూర్మెట్ సిఐ అంజిరెడ్డి, పలువురు ఎస్సైల తో పాటు 50 మంది పోలీస్ కానిస్టేబుల్స్ తదితరులు ఈ ర్యాలీ లో పాల్గొన్నారు.

# క్రీడా మైదానాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## లిసబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ కు గ్రామస్తుల ఫిర్యాదు



మిర్యాలగూడ, అక్టోబర్ 28:-( వార్త మిర్రర్ ప్రతినిధి) త్రిపురారం మండలం బొర్రాయ పాలెం రెవెన్యూ గ్రామ పరిధిలోని అల్వాల్ పాడు గ్రామపంచాయతీ సర్వే నెంబర్ 271 లోని భూమిలో నిర్మించిన క్రీడా మైదానాన్ని ఆక్రమించుకున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు చెవుల రామయ్య, గుడిపాటి వల్లయ్య, చిన్న మట్టయ్య, రావుల కోటయ్య, చంద్రయ్య, పెద్ద వెంకన్న, రమావత్ సైదా, బొలిగుర్ల సైదులు, ఎల్ఇస్లావత్ హాథిరాం, రావుల సైదమ్మలు సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు విలేఖలతో మాట్లాడుతూ గత 45 సంవత్సరాలు నుండి అల్వాలపాడు గ్రామ పరిధిలో గల సర్వే నెంబర్ 271 లో గల భూమిని తుంగపాడు వాగు ఒడ్డు భూమిని స్మశానవాటికగా వాడుకుంటున్నామని, అదే భూమి పరిధిలో ప్రైమరీ స్కూల్, గంగాభవాని దేవాలయం ఉన్నదని తెలిపారు. స్కూల్ పిల్లలకు ఇబ్బందులు అవుతున్న కారణంగా మిర్యాలగూడ మండల పరిధిలో గల ప్రభుత్వ భూమిని అప్పటి మిర్యాలగూడ ఆర్డీఓ, తహసిల్దార్లు స్మశాన వాటికకు కావలసిన భూమిని ఇవ్వడం జరిగిందన్నారు. ఆ భూమిలో స్మశాన వాటికను గ్రామస్తులు నిర్మించుకున్నారని తెలిపారు. సర్వేనెంబర్ 271 తుంగపాడు వాగు ఒడ్డున ఉన్న భూమిని అప్పటి అధికారుల సమక్షంలో అప్పటి గ్రామ సర్పంచ్ చెవుల రామయ్యయాదవ్ క్రీడా మైదానం నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. క్రీడా మైదానం సమీప రైతు కె ,గుడిపాటి శ్రీను భార్య గుడిపాటి నారాయణమ్మ పేరు మీద ఉన్న ఎకరం 1-10 గుంటల భూమి పాస్ పుస్తకం ఉండగా అధికారుల సహాయంతో ఎకరం 1-30 గుంటలుగా ఫోర్జరీ చేస్తుం అదనంగా 15 గుంటల భూమిని పాస్ పుస్తకంలో నమోదు చేయించుకోవడం జరిగిందని, క్రీడా మైదానం దున్ని సాగు చేయడానికి ప్రయత్నం చేయగా గ్రామస్తులందరు అడ్డుకున్నామన్నారు. అడ్డుకున్నందుకు గ్రామ సర్పంచ్ మీద గుడిపాటి నారాయణమ్మ కేసు పెట్టించారని, సమస్యను త్రిపురారం మండల తహసిల్దార్ కు విన్నవించగా సర్వేయర్, ఆర్ఐలను అల్వాల్ పాడు గ్రామానికి పంపించగా వారిని నారాయణమ్మ అడ్డుకోవడం జరిగిందని వివరించారు. విచారణ జరిపి క్రీడా మైదానం ఆక్రమందారులను తొలగించి, న్యాయం చేయాలని గ్రామస్తులు సబ్ కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో కోరారు. పరిశీలించి న్యాయం చేస్తానని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు.

# శ్రీ వీరభద్ర ఫైర్ క్రాకర్స్ లో సరసమైన ధరలకు నాణ్యమైన క్రాకర్స్

## దీపావలి ధమాకా... ప్రత్యేక ఆఫర్లు 25 బాక్సుల టపాసులు .. 1200 రూపాయలు మాత్రమే

వార్త మిర్రర్ ,కల్వకుర్తి 28 కల్వకుర్తి ప్రాంతవాసులకు సరసమైన ధరలకు, నాణ్యమైన టపాసులు అందించాలనే సంకల్పంతో ప్ర త్యేకమైన ఆఫర్ ను శ్రీ వీరభధ్ర కాకర్స్ నిర్వాహకులు అందించనున్నారు. దీపావళి పండుగ శుభ సందర్భంగా కల్వకుర్తిలోని మున్సిపల్ కార్యాలయం పక్కన బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్ లో ఈ షాపును మంగళవారం ఏర్పాటు చేయనున్నారు. ధనుకుల నుండి సామాన్య ప్రజలకు కూడా తక్కువ ధరలకే టపాసులు అందించాలనే మంచి ఉద్దేశంలో, గతంలో ఎప్పుడు లేని విధంగా కనివిని ఎరగని రీతిలో ప్రత్యేక ప్యాకేజ్ ను ప్రవేశపెట్టారు.. విభిన్నరకాల టపాసులు విరాజిల్లే కలర్ ల తో దీపావళి పండుగ రోజు అందరి మోహంలో చిరునవ్వు చిందించాలనే లక్ష్యంతో, 25 టపాసుల బాక్సులకు గాను కేవలం 1200 రూపాయలకు వినియోగదారులకు అందించనున్నారు. యువతను మైమరిపించేందుకు, చిన్నారుల మనస్సు దోచుకునేందుకు శ్రీ వీరభధ్ర కాకర్స్ షాపులో చిచ్చుబుడ్డి, పత్యేక బూ చక్రాలు, డ్యాన్సింగ్ బూక్రాలు, డిలక్స్ పెన్సిల్, కలర్ఫుల్ పెన్సిల్, డిలక్స్, తోక టపకాయ లు, రాకెట్ విజిలింగ్ టపాసులు, చిన్న, పెద్ద లక్ష్మి టపాసులు, సూరబాణాలు, చిన్న పిల్లల కోసం అగ్గి పెట్టెల బాణాలు, చిన్న ఎంబ్రాయిడి చిచ్చుబుడ్డిలు కార్టున్ టపాసులు, చిన్న పిల్లలు గోడకు వేసి పగు లగొట్టే ఫపన్స్ లతో పాటు వంకాయ బాంబ్లు, పెద్ద లక్ష్మి బాంబ్లతో పాటు ఆకాశంలో విభిన్న కల ర్లలో పలు శబ్దాలతో విరాజిల్లే రాకెట్లు తో పాటు పలు టపాసు లు ఈ ప్రత్యేక ఆఫర్ ద్వార వినియోగదారులకు దగ్గర కానున్నారు. దీపావళి పండుగ అంటేనే ధనలక్ష్మి పూజకు ప్రత్యేకత... పాద్యం రోజున గౌరమ్మ నోములు .. లక్ష్మీదేవి స్వర్గం విడిచి భూలోకంలో చచ్చాదుతుందనే ప్రతితీ ఉండడంతో ప్రతివారు శుభసూచికంగా తప్పకుండ పూజలు చేసి, ఇంటి ముందు చిచ్చుబుడ్డిలు, టపాస లు పేల్చి లక్ష్మిదేవికి స్వాగతం పలుకుతారు. కావున ప్రతి ఒక్కరు ఈ టపాసులను కొనుగోలు చేసి, ఆనందాన్ని పంచుకుంటారని ఆశిద్దాం. ప్రత్యేక ప్యాకేజీ ఆర్డర్ బుకింగ్ కోసం 9966209969, 798 9332466 నెంబర్ను సంప్రదించాలి.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర :



డిండి అక్టోబర్ 28 వార్త మిర్రర్ :డిండి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వడ్ల కోనుగోలు కేంద్రాన్ని డిసిసిబి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం తహసీల్దార్ ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,36 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజును చేయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు.రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మోసాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హెచ్చరించారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి సరైన మద్దతు ధర ఉంటుందని అన్నారు. నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.రైతు పండించిన ఏ గ్రేడు ధాన్యానికి 2320, బి గ్రేడు ధాన్యానికి 2300 ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. తేమశాతం 17 వరకు ఉండాలని, కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. కాంట అయిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లతో గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ ఛైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, నాగార్జున రెడ్డి, జాల నర్సింహా రెడ్డి,మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, సిపిఐ నాయకులు బుచ్చి రెడ్డి, శైలేష్,మాజి ఎంపీపీ వెంకట్ రమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్ రావు, రేఖ్య నాయక్, డిసిఈఓ శంకర్ రావు,జిల్లా సహకార కేంద్ర అధికారి పాత్యా నాయక్,ఎంపీడీవో వెంకన్న, ఎమ్మార్వో అంబటి ఆంజనేయులు,డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్,యువ నాయకులు సాయి,బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తనకు న్యాయం చేయాలని

## వికలాంగురాలు సబ్ కలెక్టర్కు ప్రజావాణిలో వినతి



మిర్యాలగూడ అక్టోబర్ 28:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం శివాలయం ముందు శనివారం, పండగల సమయంలో కొబ్బరి కాయలు అమ్ముకుంటూ జీవిస్తున్న నడుము నుండి కాళ్లు లేని వికలాంగురాలు పల్లి జ్యోతి కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్లాతో తల్లి వెంట ప్రజావాణి ప్రారంభానికి ముందు వచ్చి సబ్ కలెక్టర్ ముందు గోడు వినిపించింది. ఎన్నో సార్లు దరఖాస్తు చేసుకున్న అదృష్టంలో ఇంటి స్థలం గాని ఇల్లు గాని రాలేదని పేర్కొంది. దయ చేసి కేటాయించాలని కోరింది. అయితే మిర్యాలగూడలో డబుల్ బెడ్ రూంలలో కేటాయింపు సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఇస్తానని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర

## ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ

### పుట్టినరోజు నాడు సాలిడార్ పాఠశాలలో దుస్తులు పంపిణీ చేసిన అభిరామ్

దేవరకొండ అక్టోబర్ 28 వార్త మిర్రర్ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల కేంద్రంలోనీ సాలిడార్ లో శిరాందాసు అభిరామ్ జన్మదిన సందర్భంగా పాఠశాలలో 50 మంది విద్యార్థులకు నూతన దుస్తులు అందజేశారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న అభిరామ్ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఈ పుట్టినరోజు తనకి ఎంతో ప్రత్యేకమైనదని ఎంతోమంది విద్యార్థుల మధ్య ఇలాంటి జన్మదిన వేడుకలను కోవడం గొప్ప విషయం అని పుట్టినరోజు జరుపుకుంటున్న అభిరామ్ అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ అభిరాం పుట్టినరోజు సందర్భంగా సాలిడార్ పాఠశాలలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం అందరికీ స్ఫూర్తిదాయమని అదే విధంగా జన్మదిన సందర్భంగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయడం గొప్ప సామాజిక స్పృహ తో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహి ంచారు చాలా గర్వకారణం అని అన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులు చెవిటి మూగ సమస్యలతో బాధపడుతున్న వాటన్నిటిని ఎంతో ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని ఎప్పటికప్పుడు సమాజానికి పూర్తి దాయకంగా నిలవడం చిన్న వయసు నుండి విద్యార్థులు అలవర్చుకోవడం మంచి అలవాటని ఆమె అన్నారు. రాబోవు రోజులలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ఈ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన పిన్ని కార్యక్రమాలు నిర్వర్తిస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వనజ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ వనం మణెమ్మ శిరందాసు సుదర్శన్ సురేష్ పాఠశాల యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



## కె ఎల్ ఆర్ చేతుల మీదుగా ఆడపడుచులకు దీపావళి కానుక

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 28 =మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీ ఆడపడుచులకు కేఎల్ఆర్... దీపావళి కానుక అందజేశారు. మైనార్టీ ఛైర్మన్ యూసుఫ్ ఖాద్రీ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం, ఆహార పదార్థాలు, చీరెలను పంపిణీ చేశారు. ఈ సేవ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా కేఎల్ఆర్ సహా దేప భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... పేదలకు మానవతా దృక్పథంతో సరుకులు పంపిణీ చేయడం సంతోషం అన్నారు.ప్రతీ నాయకుడు, కార్యకర్త, కార్పొరేట్ సంస్థలు పండుగలకు వెస్ట్ ఖర్చులు చేయకుండా... బస్తీల్లో సేవ కార్యక్రమాలు చేస్తే పేదరికం పోతుందన్నారు.



## శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 28

చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి అమ్మవారి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఒడి బియ్యం వండడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని వారి చేతుల మీదుగా భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం చేయడం జరిగింది. తరంతరం మాట్లాడుతూ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల వల్ల ప్రజలలో ఆధ్యాత్మికత చింతనతో పాటు భక్తి భావం నెలకొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గోశిక నరసింహ, ప్రధాన కార్యదర్శి బత్తుల యశ్వంత్, గౌరవ అధ్యక్షులు గోశిక బాలరాజు, బడుగు జయప్రకాష్, గోశిక వినయ్ కుమార్ గోశిక ధనంజయ, గోలి శీను, క్రాంతి కుమార్, దేవాలయ అధ్యక్షుడు గోశిక నరసింహ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## మెస్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన

## భోజనం అందించాలి.. ఎస్ఎఫ్ఐ నాయకులు సాగర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 28

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కోయలగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం పథకంలో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి ప్రోటీన్ భోజనం అందించాలని, మెనూ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ లో ఉన్న బిల్స్ తక్షణమే రిలీజ్ చేసి మధ్యాహ్న భోజనం విషయంలో విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు రాకపోవడంతో వంట వండిన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు తనంతరం విద్యార్థులను కలిసి వాళ్ల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు తిగుళ్ళ శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు, దోనూరి శ్రావణ్ రెడ్డి, అజయ్, నందు తదితరులు పాల్గొన్నారు



## మృతుడి కుటుంబానికి

## ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

కల్వకుర్తి.తలకొండపల్లి అక్టోబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి:-తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కమటం వెంకటయ్య అకస్మాత్తుగా మరణించడం జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ "3,000 (మూడువేల రూపాయలు) మరియు గ్రామ మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్ రూ"2,000(రెండు వేల రూపాయలు)మొత్తం రూ" 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు, పాండురంగయ్య, విష్ణు, ఎల్లయ్య, అసత్, శ్రీనివాసులు, జంగయ్య, హుస్సేన్, ఐలయ్య, ఈదమయ్యా, శ్రీశైలం, జహంగీర్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గీత కార్మికులకు అండగా ఉంటా..ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి అక్టోబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి:- గౌడ కార్మికులు ప్రమాదాల నుంచి రక్షించుకోవడానికి కాటమయ్య రక్షక కవచం ఉపయోగపడే విధంగా ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కల్వకుర్తి,వెల్దండ మండలాలకు సంబంధించిన 56 మంది లబ్ధిదారులకు కాటమయ్య రక్షక కవచ కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డితో కలిసి గీత కార్మికులకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గీత కార్మికులకు అవ సరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.చెట్ల పై పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా ఉండడానికి కాటమయ్య రక్షక కవచం కిట్లు అందించడం జరుగుతోందని చెప్పారు. గౌడ కులస్తులకు ప్రభుత్వ పక్షాన పెన్షన్లు ,ప్రమాదాల సమయంలో పరిహారం అందించడానికి చర్యలు చర్యలు తీసుకుంటు న్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ ధదారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

